


# మనిషిలో మనిషి

పుష్య

**స**మయం సాయంత్రం నాలుగున్నర. సుశీల కాలుకాలిన పిల్లిలా తిరుగుతోంది. నాలుగ్గంటలకే వస్తానన్న భర్త యింకా రాలేదు. ఎవరూ ఫోను ఎత్తలేదు. పర్సనల్ సెక్రటరీ సీటులో లేనట్టుంది. రెస్పాన్స్ లేదు. ఇది మొదటిసారి కాదు రఘువీర్ చెప్పిన టైముకు రాకపోవడం.

రఘువీర్ అమెరికా ప్రయాణానికి వారం రోజులే వ్యవధి వుంది. ఆయన ప్రయాణానికి కావలసిన డ్రెస్సులు, టైలు, సాక్సు, షూసు అన్నీ సమకూర్చవలసిన బాధ్యత తనపై పడింది. కావలసిన నాలుగు సూట్లకి రెండు రెడీమేడ్ సూట్లు దొరికాయి. మిగతా రెంటికి తనకు కావలసిన షేడ్సు రెడీమేడ్‌లో దొరకలేదు. రేమాండ్సులో సూటు లెంక్త్సు తీసుకున్నారు. ఫాషన్ డిజైనర్స్ వారం రోజుల్లో కుట్టి యిస్తామని హామీ యిచ్చారు. కొలతలు యివ్వడానికి తీరిక కుదరడం లేదు. ఇవి కాక కావలసినవి, చీరలు కొనాలి, బ్లౌజస్‌కుట్టించాలి.

ఇంటర్ నేషనల్ స్టార్ అండ్ జూటు ప్రొడక్ట్సు లిమిటెడ్‌కు రఘువీర్ అధిపతి, మేనేజింగ్ డైరెక్టరూను. భారతదేశంలో పిల్లల బొమ్మలు, లేడీస్ హాండు బాగ్సు తయారీలో పేరు పడ్డ సంస్థ. ఒక చిన్న సిక్ యూనిట్‌ను కొని, అహర్నిశలూ శ్రమించి దేశంలో పోటీలేని సంస్థగా రూపొందించాడు రఘువీర్. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన కోరిక. ఫిబ్రవరి నాలుగో వారంలో న్యూయార్క్‌లో నిర్వహించే పెద్ద అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌లో దేశ దేశాలనుంచి పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు వచ్చి పాల్గొంటున్నారు. ఇంటర్నేషనల్ స్టార్ అండ్ జూటు ప్రొడక్ట్సు కూడా ఒక స్టాలు తీసుకుంది. ఇప్పటికే చైనా, కొరియాలు అమెరికా మార్కెట్టులో బాగా చొచ్చుకుపోయాయి. ఏ సూపర్ మార్కెట్‌లో చూసినా చైనా, కొరియా బొమ్మలే. అటువంటి స్థాయికి ఎదిగిన కాంపిటిటర్సుతో పోటీ పడడం సామాన్యం కాదు. కాని ఆ పోటీకి రఘువీర్ దిగ తల్చుకున్నాడు. ఫ్రాన్సు నుంచి, తైవాన్ నుంచి ఎక్స్పర్ట్సుని పిలిపించి ఎక్కడా కనీ వినీ ఎరగని పిల్లల బొమ్మల మోడల్స్‌ని

తయారు చేసారు. అన్నీ మర బొమ్మలే. అమెరికన్ అభిరుచికి తగ్గవే.

రెండు వారాల క్రిందట పెద్దవి రెండు కన్‌సైనుమెంట్లతో కొంతమంది డైరెక్టర్లు న్యూయార్కు వెళ్లారు. మరొక కన్‌సైనుమెంటు ఈ వారంలో వెళ్లాలి. దానికే రాత్రింబగళ్లు పనిచేస్తున్నారు. ఎగ్జిబిషన్ స్టాలులో పనిచేయడానికి ఇరవై మంది అమెరికాలో సెటిల్ అయిన ఇండియన్ అమ్మాయిల్ని ఎంపిక చేశారు. ఫ్రాన్సు, కొరియాల నుంచి వచ్చిన ఎక్స్‌పర్టులు, యింతవరకూ ఏ దేశంలోనూ యీ మోడల్స్ తయారు కాలేదని రూఢీగా చెబుతున్నారు.

ఇంతలో ఫోను మోగింది.

''రఘువీర్ మీటింగులో వున్నారు. రావడానికి ఇంకా కొంత టైము పడుతుంది'' అని పెర్సనల్ సెక్రటరీ చెప్పి ఫోను పెట్టేసింది.

ఒక్కసారి కోపం అసహనం సుశీలకు ముంచుకొచ్చాయి. చేసేది లేక సోఫాలోనే ఒరిగిపోయింది.

పెళ్లైనప్పటినుండి యిదే వరస.

ఉదయం తొమ్మిదింటికి యిల్లు వదిలితే, రాత్రి ఏ పదకొండింటికో కాని యింటి మొహం చూసేది లేదు. మధ్యాన్నం లంచి ఫాక్టరీకి పంపాలి. ఒక్కొక్కప్పుడు ఆ కారేజి అలాగే వచ్చేసేది విప్పకుండా.

పేరుకే తనకు పుస్తెకట్టాడు. కాలక్షేపం అంతా ఫాక్టరీలోనే. సుశీలకు, రఘువీర్‌కు వయసులో పదిహేను సంవత్సరాలు తేడా. ''అంత తేడాతో ఎలా చేసుకున్నావే'' అని స్నేహితులు బంధువులు అడిగారు. కాని ఏం చెయ్యగలదు. తండ్రిదే పై మాట.

తండ్రి బాంకులో సామాన్య ఉద్యోగి. తల్లి రోగిష్టిది. ముగ్గురు పిల్లల్ని పెంచి పెద్దవాళ్లను చేసి చదువులు చెప్పించడమంటే మజాకా కాదు. తను ఇంగ్లీషు ఎమ్.ఎ చేసింది. తమ్ముడు ఇంజనీరింగు చదువుతున్నాడు. చెల్లెలు కూడా బి.ఎస్‌సి పాసయింది. ఎమ్.ఎస్‌సి చదువుతానని గొడవచేస్తోంది. తమ్ముడు ఇంజనీరింగు సీటుకు మార్కులు తక్కువొచ్చాయని డొనేషన్ కట్టవలసి వచ్చింది. ఊరంతా అప్పులు చేసేశారు. వడ్డీ కట్టడమే యిబ్బందయి పోతోంది. ఇక తనకు పెళ్లెలా చేస్తారు. కట్నం లేకుండా ఎవరేనా చేసుకుంటే పెళ్లి చేసేస్తాననేవారు నాన్నగారు. పెళ్లి ఖర్చులు మాత్రం ఎక్కడ నుంచి వస్తాయి.

ఎమ్.ఎ పూర్తవగానే గత్యంతరంలేక సుశీల లయోలా కాలేజిలో లెక్చరర్‌గా చేరింది. తనకు తోడు శ్రీరామ్ కూడా మాథ్సు లెక్చరర్‌గా చేరాడు. శ్రీరామ్ తనకు క్లాసుమేటు. మంచి స్నేహితుడు. మితభాషి. నాలుగు ప్రశ్నలకు ఒకసారే జవాబు చెప్తాడు. మనిషి అందగాడు. శ్రీరామ్ తనని పెళ్లి చేసుకుంటే బావుండును అనుకునేది. తండ్రి ఒప్పుకోవాలి గదా. కట్నం ఇవ్వలేకపోయినా, అణా కానీ సమ్మంధాలు పనికి రావు నాన్నగారికి. తన జీతం కూడా జత చేస్తేనే కాని యింటి కథ వెళ్లడం లేదు. మిగతా యిద్దరి పిల్లల చదువులూ, అప్పులు తీరితేనేగాని తన పెళ్లి తలపెట్టరు.

ఓసారి నాన్నగారు భోజనం చేస్తున్నప్పుడు శ్రీరామ్ వూసెత్తింది.

''ఆ ముష్టి జీతంతో నిన్నేం పోషిస్తాడే'' అనేశారు.

''నేను కూడా ఉద్యోగం చెయ్యొచ్చును కదా'' అంది.

''జీవితాంతం తిండికీ బట్టకే స్ట్రగుల్ అవుతావా. ఇప్పటివరకూ అనుభవిస్తున్నది చాలు. డబ్బు, దసకం లేని వాడి చేతిలో చస్తే పెట్టను నిన్ను'' అని కోపంగా భోజనం దగ్గరనుండి లేచి వెళ్లిపోయారు.

ఆలోచిస్తే నాన్నగారు ఆ మాటనడంలో తప్పులేదనిపించింది. ఆయన జీవితాంతం అప్పుల ఊబిలో కూరుకుపోయివున్నారు.

శ్రీరామ్‌ని చూస్తే మాత్రం అప్పులు ఇబ్బందులు గుర్తుకొచ్చేవి కావు. అతనికీ ఇద్దరు చెల్లెళ్లున్నారు. తండ్రి చనిపోయాక యింటి బాధ్యత నెత్తిన పడ్డది. ఏనాడూ తన యింటి ప్రసక్తి తేలేదు శ్రీరామ్.

ఇద్దరం తరచు స్టాఫ్ రూంలో కలిసేవాళ్లం. ఏవో రెండు ఐటెమ్సు తెచ్చుకునేవాడు. తనకు మాత్రం అమ్మ అన్ని పదార్థాలతోనూ కారేజి పంపేది. ఏ ఐటెమ్ యిద్దామన్నా ఒప్పుకునేవాడు కాదు. చాలా మొహమాటస్తుడు.

ఉదయం తొమ్మిదింటికి యిల్లు వదిలితే, రాత్రి ఏ పదకొండింటికో కాని యింటి మొహం చూసేది లేదు. మధ్యాన్నం లంచి ఫాక్టరీకి పంపాలి. ఒక్కొక్కప్పుడు ఆ కారేజి అలాగే వచ్చేసేది విప్పకుండా. పేరుకే తనకు పుస్తెకట్టాడు. కాలక్షేపం అంతా ఫాక్టరీలోనే. సుశీలకు, రఘువీర్‌కు వయసులో పదిహేను సంవత్సరాలు తేడా. ''అంత తేడాతో ఎలా చేసుకున్నావే'' అని స్నేహితులు బంధువులు అడిగారు. కాని ఏం చెయ్యగలదు. తండ్రిదే పై మాట.

ఓనాడు లంచి అయాక తీరిగ్గా వాలుకుర్చీలో నడుం వాల్చాం. అతను మాత్రం నెక్స్టు క్లాసుకు ప్రిపేరవుతున్నాడు.

''అన్నట్టు శ్రీరామ్ చెప్పడం మరిచాను. మానాన్న నాకు సమ్మంధాలు చూస్తున్నారు'' అంది.

అతను మౌనంగా వూరుకున్నాడు.

''ఏం అలా వూరుకున్నావ్ మాటాడకుండా'' అంది.

''ఏం లేదు. ఏదో పరధ్యాన్నంగా విన్నాను. మంచి సమ్మంధం వస్తే తప్పక చేసుకో'' అన్నాడు.

అంటే తన మీద అతనికి ఎటువంటి అభిప్రాయం లేదన్నమాట. లేక చెప్పడానికి బిడియ పడుతున్నాడా!

ఇంతలో టైమయిందని లేచి క్లాసుకు వెళ్లిపోయాడు. ఒక పక్క నాన్నగార్కి తాను శ్రీరామ్‌ని చేసుకోవడం ససేమిరా యిష్టం లేదు. ఇటు చూస్తే శ్రీరామ్ ముభావాన్ని అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. అంతా అయోమయంగా వుంది సుశీలకు.

తండ్రి ససేమిరా కాదన్నా శ్రీరామ్‌ని ఒదులుకోవడం యిష్టం లేదు సుశీలకు. రోజు రోజుకూ అతనికి దగ్గరవడానికి ప్రయత్నిస్తోంది. ఒకటి రెండు సార్లు వాళ్లమ్మ గార్ని పలకరించి వచ్చింది. ఆ కుటుంబంలో అంతా అమాయకులే. మాయా మర్మం లేని వాళ్లు. తనకెంతో నచ్చింది వాళ్ల కుటుంబం.

రెండ్రోజులు శలవులొస్తున్నాయన్న ఉత్సాహంతో శుక్రవారం మధ్యాన్నం తోటి లెక్చరర్లంతా యిళ్లకు వెళ్లిపోతున్నారు. సుశీల, శ్రీరామ్‌లు కూడా అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్నారు.

''రేపు సాయంత్రం మెరీనా బీచికి వెళ్తున్నాను. నువ్వుకూడా రాకూడదూ'' అన్నది సుశీల.

రావడానికి వీలుపడదని చెపుదామనుకుంటూనే అప్రయత్నంగా సరే'' అన్నాడు.

''నేను కేఫ్టీరియాకు దగ్గరగా కూచుంటాను ఐదింటికి'' అని చెప్తూ వుండగానే టి.నగర్ బస్సు రావడం, బస్సెక్కి శ్రీరామ్ వెళ్లిపోవడం జరిగిపోయింది. సుశీల యింకా ఆలోచనల్లోనే వుంది. తనకు కావలసిన బస్సు యింకా రాలేదు.

మర్నాడు సాయంత్రం చక్కగా అలంకరించుకుని ఐదు కాకుండానే మెరీనా బీచిలో శ్రీరామ్ కోసం ఎదురు చూస్తూ కూచుంది. అప్పటికే జనంతో నిండిపోయింది మెరీనా.

''బస్సు దొరకడం ఆలస్యమైంది'' అంటూ వచ్చి తన పక్కనే కూర్చున్నాడు శ్రీరామ్. అతని చెల్లెళ్లిద్దరినీ తీసుకొచ్చాడు. ఏంటిలాంటిపని చేశాడని తనలోనే విసుక్కుంది. కొంతసేపటికి 'నీళ్లతో కాళ్లు తడుపుకుని వస్తాం' అని చెల్లెళ్లిద్దరూ వెళ్లారు. కొంతసేపటివరకూ ఆ మాటా, యీమాటా చెప్పి అసలు కథకి వచ్చింది సుశీల.

''శ్రీరామ్, ఎన్నాళ్లిలా వుంటావ్. పెళ్లి చేసుకోకూడదా'' అని ప్రశ్నించింది. వెంటనే అతని దగ్గర నుండి జవాబు రాలేదు. ఇంకే ప్రశ్నలడుగుతుందో అన్న భయంతో ''చూడు సుశీలా, మా నాన్న పోయాక నామీద కొండంత భారం పడ్డది. చెల్లెళ్లకి చదువులు చెప్పింది మంచి సమ్మంధాలు చూసి పెళ్లిళ్లు చేయాలి. వీటన్నిటికీ బోలెడంత డబ్బుకావాలి. ఇవన్నీ ఉంచుకుని నన్నెలా పెళ్లి చేసుకోమంటావు'' అని ఎదురు ప్రశ్నవేశాడు.

సుశీల మరి మాటాడలేకపోయింది.

''ఇవన్నీ జరిగేదెప్పుడు. తనని పెళ్లి చేసుకునేదెప్పుడు'' అని నిట్టూర్చుంది. అడగకుండా ఉంటేనే బావుండేదేమో అని అనుకుంది.

చీకటి పడుతోంది. చెల్లెళ్లిద్దరూ కెరటాల్లో బట్టలు తడుపుకుని వచ్చి పక్కనే కూలబడ్డారు. వేరు శనగపలుకులు పొట్లాలు కట్టించి అందరికీ యిచ్చాడు శ్రీరామ్.

ఆ రోజు కథ అలా ముగిసింది.

ఇంతలో నాన్నగారి స్నేహితుడు తనకి ఒక మంచి సమ్మంధం తెచ్చాడు. ఆ సమ్మంధం నాన్నగార్కి చాలా నచ్చింది. పెళ్లికొడుకు చాలా డబ్బు, పేరూ వున్న ఇండస్ట్రియలిస్టు. నలభై ఐదు ఏళ్ల వాడు. డైవోర్సీ. కాని కట్నం అక్కరలేదు. అమ్మ ద్వారా చెప్పించారు. తాను ససేమిరా వొప్పుకోలేదు.

''నాకు కావలసింది డబ్బా, హోదా కాదు.

ఈడూ, జోడూ కుదిరిన వాడయితే జీవితంలో సుఖపడవచ్చు'' అన్నాను.

''ఈడూ, జోడుకి ఏం తక్కువొచ్చింది. నీకు మాత్రం లేవా ముప్ఫై ఏళ్లు. నిన్ను ఏ బాలాకుమారుడొచ్చి వరిస్తాడు'' అన్నారు నాన్నగారు చాలా విసురుగా. కన్నతండ్రే యిలా మాట్లాడడం తనకు చాలా బాధనిపించింది. ఆయన పడ్డ కష్టాల వల్ల డబ్బు తప్ప మరొకటి కనిపించదాయనకు. అమ్మతో చెప్పి ప్రయోజనం లేదు.

''సరే'' అని ఒప్పుకున్నాను.

ఇప్పుడు తానొక బంగారు పంజరంలో చిలకను. రెండెకరాల ఆవరణలో పెద్ద బంగళా. బంగళా చుట్టూ పెద్ద పెద్ద పళ్ల చెట్లు, రకరకాల పూల మొక్కలు. వాటి సంరక్షణకు ఇద్దరు మాలీలు. ఇంటి నిండా నౌకర్లు. రెండు కార్లు. ఒకటి తనకు, రెండొది రఘువీర్‌కు. చేతినిండా పుష్కలంగా డబ్బు. ఇంకేం కావాలి. నాన్నగారి కోరిక నూటికి నూరుపాళ్లూ నెరవేరింది.

పోర్టికోలో కారాగిన చప్పుడు సుశీల ఆలోచనలకు అడ్డుకట్టవేసింది. తటాలున సోఫాలోంచి లేచి కూర్చున్నది.

''సారీ సుశీ. లేటయ్యాను. ఈ ఎగ్జిబిషన్ కాదు కాని నా ప్రాణం తోడేస్తోంది. రోజుకో కొత్త సమస్య వచ్చి పడుతోంది'' అని సంజాయిషీ చెప్పుకున్నాడు రఘువీర్. జవాబు ఆశించకుండానే లోనికి వెళ్లిపోయాడు.

రఘువీర్ ఫ్రెషప్పై వచ్చేసరికి రెండు కప్పుల్లో 'టీ' సిద్ధంగా వుంది. ఇద్దరూ టీ సిప్ చేస్తూ రిలాక్సవుతున్నారు. ఇంతలో ఫోను మోగింది. ఫాషన్ డిజైనర్సు తొందరగా వచ్చి కొలతలు యిమ్మంటున్నారు. త్వరగా టీ ప్రహసనం ముగించుకొని యిద్దరూ బయల్దేరారు.

ఫాషన్ డిజైనర్సు పని పావుగంటలో అయిపోయింది. రెండు సూట్లలో ఒకటి మాత్రం డబల్ బ్రెసెటెడ్ సూటు కావాలన్నాడు. మూడురోజుల్లో ట్రయల్ యిస్తామన్నారు. మరి రెండు రోజుల్లో డెలివరీ యిస్తామన్నారు. ఇక షర్టులు బ్రాండెడువి కావాలన్నాడు. రెండు ఎలెన్‌సోలీ, రెండు ఏరో, మరో రెండు వాన్ హూసెన్ షోరూముల్లో సెలెక్టు చేశారు. తనకు కావలసిన షేడ్సు దొరికినందుకు రఘువీర్ సంతోషించాడు. సాక్సు, షూస్ తనకు కావలసినన్నియింట్లోనే వున్నయి. సుశీల బలవంతం చేస్తే 'రిబాక్' షూ ఒకటి తీసుకున్నాడు. రఘువీర్‌కి ఉన్న టైలలో చాలా మట్టుకు జోడియాక్‌వే. వెరైటీ కోసం స్టేటు ఎక్స్ ప్రెస్‌వి మూడు తీసుకున్నాడు. రఘువీర్ న్యూయార్కు ప్రయాణానికి కావలసినవన్నీ కుదిరనట్టే.

సుశీల శారీస్, బ్లౌజస్ తీసుకోవాలి. ఇండియా శారీ హౌస్‌కు వెళ్తున్న సమయంలో న్యూయార్క్‌కి ఫాక్స్ మెసేజికి జవాబివ్వలేదని గుర్తుకొచ్చిది.

''అరగంటలో వచ్చేస్తాను. అర్జెంటుగా ఫాక్టరీకి వెళ్లాలి. నువ్వు చీరలు సెలక్టు చేస్తూవుండు'' అని హడావిడిగా రఘువీర్ వెళ్ళిపోయాడు. సుశీల కోపంతో భగ్గుమంది. ఇలా అయితే పనులు ఎప్పటికి తేల్తాయి అనుకుంది.

ఇండియా శారీ హౌస్‌లో ఒక పట్టాన సెలక్షను కుదరలేదు. కుప్పలు కుప్పలుగా చీరలు పడేశారు.

## హాట్ ఫేవరెట్



**టీ**వి రంగంలో మానసివర్మ ఇప్పుడో హాట్ ఫేవరెట్. 'జూమ్' ఛానల్‌లో బికినితో నటించి ఈ ముద్దుగుమ్మ ప్రేక్షకుల్లో వేడి పుట్టించింది. తెలుగు సీరియల్స్ కొంచెం మడి ఆచారం పాటిస్తున్నాయి కాని, హిందీ సీరియల్స్ మటుకు నాలుగడుగులు ముందుకేశాయి. ఎక్స్‌పోజింగ్‌లో మానసికి ఎలాంటి సంకోచాలు లేవు. 'కహాని ఘర్‌ఘర్‌కి' సీరియల్ ఆమెకు మంచి పేరు తెచ్చింది. 'కైసా ఏ ప్యార్ హై' సీరియల్‌లో వన్నెల వగలాడిగా మానసి దర్శనమివ్వబోతున్నది.

లేటెస్టు డిజైన్లు చాలా వచ్చాయి. పట్టుతోనూ, సిల్కు తోనూ కొన్ని సెలక్టు చేసింది. రఘువీర్ చూడాలని పదిచీరలు పక్కన పెట్టించింది. బ్లౌజస్ సెక్షనుకు వెళ్లి మాచింగు బ్లౌజస్ తీసుకుంది.

రఘువీర్ వెళ్లి గంటదాటిపోతోంది. ఇంకా రాలేదు. కాలక్షేపానికి పక్కనే వున్న బుక్‌షాపులోకి వెళ్లింది. అక్కడున్న పుస్తకాలతో చాలా మట్టుకు తన దగ్గర వున్నవే. న్యూయార్క్ టైమ్సుబెస్టు సెల్లర్ లిస్టు చూసి డాన్‌బ్రౌన్ రాసిన 'డావిన్సీ కోడ్' తీసు కొని పాక్ చేయించింది.

గిఫ్ట్ సెంటర్‌లో కాలేజీ స్టూడెంట్లు కోలాహ లంగా వున్నారు. 'వాలంటైన్స్ డే' కార్డుల కోసం తగువులాడుకుంటున్నారు. ఫిబ్రవరి పద్నాలుగు వాలైంటైన్స్ డే. ప్రేమైక జీవులకు పర్వదినం. రెండ్రో జుల్లో వస్తోంది.

సుశీలకు శ్రీరామ్ కళ్లల్లో కదిలాడు.

''పూర్ క్రీచర్. ఏం చేస్తున్నాడో'' తన జీవితాన్ని అతనితో పంచుకుందామనుకున్నది. ఎన్నెన్నో కలలు కన్నది. ఫలించలేదు. ఈ రకంగానైనా గుర్తుపెట్టుకుంటాను'' అనుకొని ఆ గుంపులో కెళ్లి తనూ ఓ కార్డు సెలక్టు చేసి తీసుకుంది. అక్కడనుండి బయ టపడి హాండుబాగ్‌లో కార్డు పెట్ట బోయే సమయానికి రఘువీర్ వచ్చే శాడు.

''అదేంటి'' అన్నట్టు చూశాడు.

''వాలంటైన్ కార్డు''

''ఎవరికి'' అన్నట్టు కళ్లతోనే ప్రశ్నించాడు.

''మీకే'' అన్నది మాటలు తడబ డుతూ.

రఘువీర్ మొహంలో కనిపించి నది ఆనందమో, అనుమానమో సుశీ లకు తెలియలేదు.

అప్పటికే బాగా పొద్దుపోయింది. త్వరగా చీరల సెలక్షను పూర్తి చేసు కొని ఇంటి ముఖం పట్టారు.

సుశీలను బంగళా దగ్గర దింపి ఫాక్టరీకి బయలుదేరాడు.

''రావడం లేటవుతుంది. నాకోసం వెయిట్ చెయ్యకు'' అని చెప్పి వెళ్లిపో యాడు.

నిర్మానుష్యమైన రోడ్డు మీద కారు దూసుకుపోతోంది.

సుశీల కొన్న వాలెంటైన్ కార్డు గుర్తుకొచ్చింది. అప్రయత్నంగా 'రమ' కళ్లలో కదిలింది. 'రమ' తన మాజీ భార్య. అమాయకురాలు. ఎమోషనల్‌గా వుండడం తప్ప మాయా మర్మం తెలియనిది. తనతో తగవుపెట్టుకోని రోజుండేది కాదు. ఫాక్టరీ నుండి లేటుగా రావడం, ఆది వారమంతా క్లబ్బులో తాగి కార్డ్సు ఆడడం ఆమెకు ఇష్టముండేదికాదు. నిజానికి క్లబ్ లైఫంటే రమకు చాలా యిష్టం. ప్రతిరోజూ క్లబ్బుకి వెళ్లేది. రోజూ వెళ్లడానికి తనకు తీరిక వుండేది కాదు. ఆదివారం ఒకే ఒక్క రోజు తన కోసం గడుపుకునే రోజు.

''ఇలాంటి జీవితం నాక్కక్కరలేదు. నాదారి నేను చూసుకుంటాను'' అనేది.

రమ తండ్రి రిటైర్డ్ ఆర్మీ కమాండరు. రమకు చిన్నప్పుడే తల్లి చనిపోయింది. తండ్రే అల్లారుము ద్దుగా ఆడినది ఆట పాడినది పాటగా పెంచాడు. తాతల నాటి ఆస్తి బోలెడుంది. తండ్రి ఉద్యోగరీత్యా దేశాలు తిరుగుతూ వుంటే తను మాత్రం హాస్టలులో వుండి ఎమ్.ఎ వరకూ చదువుకుంది. చదువు పూర్త వడం, తండ్రి ఆర్మీ నుండి రిటైరవడం ఒకేసారి జరి గాయి. తండ్రి పెంపకంలో ముద్దుగా పెరిగిన పిల్లని పెళ్లిచేసుకోవడం ఉండే యిబ్బందులను తను ఊహించలేదు. లావిష్‌గా ఖర్చు చేయడం తరుచు విహార యాత్రలకు వెళ్లిపోవడం, ఖరీదైన హోటళ్లలో బసచేయడం, ఒకప్పుడు తనకు ఇబ్బందిగానే వుండేది. కాని ఆమె విలాసాలకు తనెప్పుడూ అభ్యంతర పెట్టలేదు. భర్త ఎప్పుడూ తన పక్కనే వుండాలనుకుంటూ వుండేది. అక్కడే ఆమె అసం తృప్తి ప్రారంభమైంది. కోట్ల మీద వ్యాపారం చేస్తూ, అహర్నిశలు వ్యాపార వృద్ధికి శ్రమిస్తున్న సమ యంలో విలాసాలకు అవకాశమేది.

ఈ పరిస్థితులతో కాంప్రమైజ్ కాలేకపోయింది రమ. విడాకులిస్తానని బెదిరించింది. తాను దేనికీ తలొగ్గే పరిస్థితిలో లేడు. మామగారు ఫాక్టరీని అమ్మేయమన్నారు. అది తనకు నచ్చలేదు. చివరకు మ్యూచువల్ కన్సెంటు మీద విడాకులు తీసుకోవల సిన అవసరం వచ్చింది.

అప్పుడప్పుడు రమ క్లబ్బులో కలిసేది. ఇద్దరూ కలిసి భోజనం చేసేవారు. అంతే. అంతకు మించి ముందుకు సాగలేదు. వయస్సులో చిన్నదే అయినా మళ్లా పెళ్లి ప్రయత్నం చేసినట్టులేదు.

తనకూ వయస్సు మీద పడుతున్నది. కంపాని యన్ లేకుండా చివరి రోజుల సవ్యంగా గడపవని భయమేసింది. సుశీలను చేసుకున్నాడు.




ఆలోచనలతో కారు స్పీడు తగ్గి పోయింది. అప్రయత్నంగానే కారు తిప్పి షాపింగు కాంప్లెక్సుకు దగ్గ రగా కారాపాడు. ఇండియా కాఫీ హౌస్‌లో వేడి కాఫీ తాగి, మరికొం తగా షాపింగు చేసుకుని ఇంటికి బయల్దేరాడు.

సుశీల భోజనం చేసి నిద్రపో తోంది. నాగయ్య అయ్యగారి కోసం ఎదురుచూస్తున్నాడు. రఘువీర్ రాగానే భోజనం పెట్టి ఇంటికి వెళ్లి పోయాడు.

రాత్రి చాలా సేపటివరకూ ఏవో కాయితాలు చూసుకొని నిద్రకు ఉప క్రమించాడు రఘువీర్.

తెల్లవారేక అంతా మామూలే. తొందరగా డ్రెస్ చేసుకుని ఫాక్టరీకి బయలుదేరడానికి సిద్ధమవుతు న్నాడు. సుశీల బ్రేక్‌ఫాస్టు రెడీ చేసింది.

న్యూయార్కు నుండి టెలిఫోను.

రాత్రి పంపిన ఫాక్స్ మెసేజి లేట యిపోయింది. అర్థం కావడంలేదు. తొందరగా ఫోనులో మెసేజీ చెప్ప మన్నారు. మెసేజి కాపీ కోసం బ్రీఫ్‌కేసు ఎంత వెదికినా కనిపిం చడం లేదు. బ్రీఫ్‌లో వున్న కాయితా లన్నీ సోఫా లో వొంపేశాడు.

ఫాక్సు మెసేజి కాపీ రఘువీర్‌కు దొరికింది. ఆ కాయితాల్లోంచి పడ్డ కార్డొకటి సుశీల చేతిలో పడింది.

అది వాలెంటైన్సు కార్డు, రమ ఎడ్రసు రాసి వుంది.

కార్డు చూసి సుశీల విస్తుపో యింది.

★